దిన పత్రిక

# తొలి సమయం

వాస్తవమే గమ్యం! గమనం!!

సంపుటి: 3 | సంచిక : 258 | శనివారం 26. 9. 2026 | ఎడిటర్ వేములు అయోధ్య రాములు | పేజీలు 4 | వెల: 5.00


## అన్ని వర్గాల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం : మంత్రి లక్ష్మణ్ కుమార్

ధర్మపురి నియోజకవర్గంలోని అన్ని వర్గాల ప్రజల సంక్షేమం, అభివృద్ధే ధ్యేయంగా తమ ప్రభుత్వం పనిచేస్తోందని రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి లక్ష్మణ్ కుమార్ అన్నారు. పెగడపల్లి మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి, సీఎం సహాయనిధి చెక్కులను మంత్రి అందజేశారు. రూ.39 లక్షల విలువైన కళ్యాణ లక్ష్మి, రూ.31 లక్షల విలువైన సీఎం సహాయనిధి చెక్కులు మంజూరు కాగా, అధికారులతో కలిసి వాటిని లబ్ధిదారులకు పంపిణీ చేశారు.

ఈ సందర్భంగా మంత్రి లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ.. అర్హులైన ప్రతి పేద కుటుంబానికి ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేశామని తెలిపారు. రేషన్ కార్డుల ద్వారా సన్నబియ్యం అందించడంతో పాటు మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం కల్పిస్తున్నామని చెప్పారు. అన్ని వర్గాల ప్రజల సంక్షేమం, అభివృద్ధికి ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. రెండో విడతలో మరింత మంది అర్హులకు ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేస్తామని తెలిపారు. దసరా నాటికి మహిళలకు ఇందిరమ్మ చీరలు పంపిణీ చేస్తామని పేర్కొన్నారు.

## నషాముక్త్ తెలంగాణ.. డ్రగ్స్ కట్టడిలో దేశానికే ఆదర్శం : డీజీపీ సీవీ ఆనంద్

- జాతీయ స్థాయిలో సత్తా చాటిన ఈగల్ ఫోర్స్
- అరెస్టుల్లో జాతీయ సగటు కంటే మూడింతలు ముందున్న తెలంగాణ

డ్రగ్స్ నియంత్రణ, అక్రమ రవాణా నెట్‌వర్క్‌ల ఛేదింపులో తెలంగాణ పోలీస్ శాఖ దేశానికే ఆదర్శంగా నిలుస్తోందని రాష్ట్ర డీజీపీ సి.వి. ఆనంద్ కొనియాడారు. డ్రగ్స్ మహమ్మారిని మూలాలతో సహా అంతం చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఈగల్ ఫోర్స్ జాతీయ స్థాయిలో అత్యుత్తమ ప్రతిభ కనబరుస్తోందని ప్రశంసించారు. ఇటీవల న్యూఢిల్లీలో జరిగిన జాతీయస్థాయి యాంటీ నార్కోటిక్స్ అధిపతుల సమావేశంలో వెల్లడైన పనితీరు నివేదికల ప్రకారం.. కేంద్రం నిర్దేశించిన 10 కీలక మదింపు అంశాలకు గాను, ఏకంగా ఆరు అంశాల్లో తెలంగాణ పోలీసులు జాతీయ స్థాయిలో అగ్రభాగాన నిలిచారని ఆయన స్పష్టం చేశారు. శుక్రవారం హైదరాబాద్‌లోని డీజీపీ ప్రధాన కార్యాలయంలో ఈగల్ ఫోర్స్ డైరెక్టర్ సందీప్ శాండిల్య, ఇతర ఉన్నతాధికారులు, సిబ్బందితో డీజీపీ ప్రత్యేకంగా సమావేశమై డ్రగ్స్ నియంత్రణ పనితీరును సుదీర్ఘంగా సమీక్షించారు.జాతీయ స్థాయిలో సగటున 1.3 మందిని అరెస్టు చేస్తుండగా.. తెలంగాణలో 3.7 మందిని అరెస్టు చేస్తున్నారు. ఈ సమీక్షా సమావేశంలో డ్రగ్స్ నెట్‌వర్క్‌పై విస్తుపోయే గణాంకాలను అధికారులు డీజీపీకి వివరించారు. ముఖ్యంగా డ్రగ్స్ కేసుల్లో నిందితుల అరెస్టుల విషయంలో రాష్ట్ర పోలీసులు కనబరుస్తున్న పనితీరు అద్భుతంగా ఉంది అన్నారు. జాతీయ స్థాయిలో డ్రగ్స్ కేసుల్లో ప్రతి కేసుకు సగటున 1.3 మందిని అరెస్టు చేస్తుండగా.. తెలంగాణలో మాత్రం ఆ సంఖ్య 3.7గా నమోదైంది. అంటే, ఏ ఒక్క డ్రగ్స్ కేసు పట్టుబడినా కేవలం దొరికిన పెడ్లర్ల వద్దే దర్యాప్తును ఆపేయకుండా, ఆ నెట్‌వర్క్ వెనుక ఉన్న అసలు సూత్రధారులు, సరఫరాదారులు, ఫైనాన్షియర్లను సైతం వదిలిపెట్టకుండా లోతుగా దర్యాప్తు చేసి అరెస్టులు చేస్తున్న తీరుకు ఇది



నిలువెత్తు నిదర్శనమని డీజీపీ అభినందించారు.



పర్యాటక కేంద్రం వద్ద

## అమ్మాయికి వేధింపులు

- బీహార్‌లో మరో ఘటన.. ఆరుగురిపై కేసు
- మందార పర్వతం వద్ద యువతిపై దాడి..

4వ పేజీలో





## కీరదోసతో 'కండోమ్ క్లాస్'

- విద్యార్థులకు ప్రత్యక్షంగా వివరించిన బయాలజీ టీచర్
- 'అవగాహన అవసరమే' అంటున్న కొందరు.. 'మరీ ఇంత వివరమా?' అంటున్న మరికొందరు

4



సంఘ్ పరివార్‌ను ఓడించేందుకు అందరూ ఏకం కావాలి

# గాంధీ పరివార్ కోసం ప్రాణాలైనా ఇస్తా

### దేశంలో సంఘ్ పరివార్, గాంధీ పరివార్‌ల మధ్యే అసలైన పోరాటం

- ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం గాంధీ పరివార్‌కు అండగా నిలవాలి
- కేరళ వేదికగా సీఎం రేవంత్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు
- 'ఆర్యదాన్ ముహమ్మద్-2026' బెస్ట్ పబ్లిక్ సర్వెంట్ అవార్డును అందుకున్న సీఎం

తొలి సమయం హైదరాబాద్

దేశంలో ప్రస్తుతం 'సంఘ్ పరివార్', 'గాంధీ పరివార్' మధ్య రాజకీయ పోరాటం జరుగుతోందని సీఎం రేవంత్‌రెడ్డి వ్యాఖ్యానించారు. సంఘ్ పరివార్‌ను ఓడించేందుకు దేశవ్యాప్తంగా గాంధీ పరివార్‌కు అండగా నిలవాలని కోరారు. ఈ రాజకీయ పోరాటంలో గాంధీ కుటుంబానికి అండగా నిలిచేందుకు అవసరమైతే తన ప్రాణాన్ని సైతం త్యాగం చేయడానికి సిద్ధంగా ఉన్నానని ప్రకటించారు. కేరళలోని నిలంబూర్‌లో శుక్రవారం జరిగిన ఆర్యదాన్ ముహమ్మద్ స్మారక కార్యక్రమంలో రేవంత్‌రెడ్డి ఈ వ్యాఖ్యలు చేశారు. ఆయన వ్యాఖ్యలను తాజా వార్తా కథనాలు కూడా నమోదు చేశాయి. దేశ రాజకీయాల్లో ప్రస్తుతం రెండు భిన్న రాజకీయ భావజాలాల మధ్య పోరాటం సాగుతోందని రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు. ఒకవైపు సంఘ్ పరివార్, మరోవైపు గాంధీ పరివార్ ఉన్నాయని చెప్పారు. మతం, భాష, సంస్కృతి, కులం పేరుతో సంఘ్ పరివార్ దేశాన్ని విభజిస్తోందని ఆయన ఆరోపించారు. మరోవైపు గాంధీ

మిగతా 2 లో



## ఐలమ్మ స్ఫూర్తితో సామాజిక న్యాయం

వివరాలు 2వ పేజీలో

## ఆర్టీసీ ఎన్నికల్లో టీడబ్ల్యూయూకు కాంగ్రెస్ మద్దతు..



తొలి సమయం హైదరాబాద్

త్వరలో జరగనున్న ఆర్టీసీ గుర్తింపు సంఘం ఎన్నికలకు సంబంధించి కాంగ్రెస్ పార్టీ కీలక నిర్ణయం తీసుకుంది. అక్టోబర్ 9న జరగనున్న ఈ ఎన్నికల్లో తెలంగాణ ఆర్టీసీ వర్కర్స్ యూనియన్ (టీడబ్ల్యూయూ-రిజిస్ట్రేషన్ నం.గా-4522)కు సంపూర్ణ మద్దతు ప్రకటిస్తున్నట్లు టీపీసీసీ అధ్యక్షులు మహేష్‌కుమార్ గౌడ్ ప్రకటించారు. ఈ మేరకు ఆయన పార్టీ శ్రేణులకు శుక్రవారం స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. రాష్ట్రంలోని అన్ని జిల్లాలు, నగరాలు, అసెంబ్లీ నియోజకవర్గాల పరిధిలోని ఆర్టీసీ డిపోలలో కాంగ్రెస్ అనుబంధంగా పనిచేస్తున్న టీడబ్ల్యూయూ అభ్యర్థులకు పూర్తి సహకారం అందించాలని కోరారు. కార్మికుల మధ్య ఐక్యత కోసం ఇతర యూనియన్లను ప్రోత్సహించవద్దని పార్టీ నాయకులకు సూచించారు. ఈ ఎన్నికల నిర్వహణ, పార్టీ శ్రేణులు, కార్మికుల మధ్య సమన్వయం కోసం టీపీసీసీ ఉపాధ్యక్షులు, టీడబ్ల్యూయూ గౌరవాధ్యక్షులు బొంతు రామ్మోహన్‌ను సమన్వయకర్తగా నియమించారు. టీడబ్ల్యూయూ ప్రెసిడెంట్‌గా మొగుళ్ల రాజిరెడ్డిని నియమించారు.



## గ్రామీణ తెలంగాణకు శాశ్వత మౌలిక వసతుల కల్పనే ప్రభుత్వ లక్ష్యం

తొలి సమయం హైదరాబాద్

గ్రామీణ తెలంగాణకు మెరుగైన, నాణ్యమైన రహదారి సౌకర్యాలను అందించడమే ప్రభుత్వ లక్ష్యమని పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖల మంత్రి సీతక్క అన్నారు. హ్యామ్ (నాబీ) విధానంలో చేపడుతున్న గ్రామీణ రహదారుల అభివృద్ధి పనులను వేగంగా పూర్తి చేసి, గ్రామీణ ప్రాంతాలకు శాశ్వత మౌలిక వసతులు కల్పించాలని అధికారులను ఆదేశించారు. హనుమకొండ కలెక్టరేట్‌లో శుక్రవారం ఉమ్మడి వరంగల్, ఖమ్మం జిల్లాల ప్రాంతీయ సమీక్షా సమావేశం నిర్వహించారు. పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా శాఖల అభివృద్ధి కార్యక్రమాలపై మంత్రి సీతక్క అధికారులతో సమీక్షించారు. హ్యామ్ రహదారుల నిర్మాణానికి సంబంధించి అధికారులతో పాటు కాంట్రాక్టర్లతో ప్రత్యేకంగా సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మీడియాతో మాట్లాడారు.

## రాహుల్ వైద్య పరీక్షలు చేయించుకోవాలి



- ప్రధాని, హోంమంత్రిపై వ్యాఖ్యలు దురదృష్టకరం
- ఫిరాయింపులు ప్రోత్సహిస్తూ ఓట్ చోరీ అనడం ద్వంద్వ వైఖరి
- రాజ్యాంగబద్ధ సంస్థలు, బలగాలపై నమ్మకం లేకపోవడం సిగ్గుచేటు
- రాహుల్‌పై కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి ఆగ్రహం

3

## గంగమ్మ ఒడికి మహా గణపతి

- జై గణేశ నినాదాల మధ్య ఖైరతాబాద్ గణనాథుడి నిమజ్జనం
- మధ్యాహ్నం 2.15 గంటలకు పూర్తయిన ప్రధాన ఘట్టం
- మహా గణపతిని వీడ్కోలు పలికేందుకు భారీగా తరలివచ్చిన భక్తులు
- క్రేన్ నంబర్--4 వద్ద ప్రత్యేక పూజల అనంతరం హుస్సేన్‌సాగర్‌లో నిమజ్జనం
- ట్యాంక్‌బండ్‌పై కొనసాగుతున్న విగ్రహాల నిమజ్జనం.. పోలీసుల పటిష్ఠ బందోబస్తు

3





## మోటార్లు నడిపి జలాశయాలు నింపాలి

- గోదావరిలో వరద పోతుంటే బురద రాజకీయాలా?
- రైతుల ఆవేదన కనిపించడం లేదా
- నీళ్లు లేక సిద్దిపేటలో పామ్ ఆయిల్ ఫ్యాక్టరీ నడవని పరిస్థితి
- ఎల్‌నినోను కారణంగా చూపి బాధ్యత నుంచి తప్పించుకోవద్దు
- మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డికి మాజీ మంత్రి హరీష్ రావు లేఖ

3



దిన పత్రిక
తొలి సమయం
వాస్తవమే గమ్యం! గమనం!!



## పిడుగుపాటు బాధిత కుటుంబానికి ఎమ్మెల్యే మేఘారెడ్డి భరోసా - ప్రభుత్వ సాయం అందిస్తాం



**తొలి సమయంపెబ్బేరు, సెప్టెంబర్ 25**

వనపర్తి జిల్లా పెబ్బేరు మండలం సుగూరు గ్రామంలో పిడుగుపాటుకు గురై మృతి చెందిన లక్ష్మి కుటుంబాన్ని వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి గురువారంపరామర్శించారు. బాధిత కుటుంబాన్ని కలిసి ఎమ్మెల్యే ఓదార్చారు. లక్ష్మి మృతి పట్ల తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ప్రమాదం ఎలా జరిగిందో కుటుంబ సభ్యులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ, బాధిత కుటుంబానికి ప్రభుత్వంనుండిఅందాల్సిన ఆర్థిక సాయం త్వరగా అందేలా చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు. కుటుంబానికి అన్ని వేళలా అండగా ఉంటానని భరోసా ఇచ్చారు. ఈ సందర్భంగా ప్రజలు వర్షాకాలంలో అప్రమత్తంగా ఉండాలని, ఉరుములు, పిడుగులు పడే సమయంలో పొలాల్లో, చెట్ల కింద, విద్యుత్ స్తంభాల దగ్గర ఉండవద్దని, సురక్షిత ప్రాంతాల్లో తలదాచుకోవాలని సూచించారు. ఎమ్మెల్యే వెంట స్థానిక కాంగ్రెస్ నాయకులు,ప్రజాప్రతినిధులు, గ్రామస్తులు పాల్గొన్నారు

## శ్రీరంగాపూర్ చారిత్రక ఆలయంలో అర్ధరాత్రి చోరీ - పురాతన విగ్రహాలు మాయం

**తొలి సమయం శ్రీరంగాపూర్, సెప్టెంబర్ 25**



వనపర్తి జిల్లా శ్రీరంగాపూర్ మండల కేంద్రంలోని చారిత్రక శ్రీరంగనాయకస్వామి ఆలయంలో అర్ధరాత్రి చోరీ జరిగింది .గుర్తుతెలియని దుండగులు ఆలయంలోకి ప్రవేశించి పురాతన విగ్రహాలను దొంగిలించుకెళ్లారు. శుక్రవారం ఉదయం ఆలయానికి వచ్చిన అర్చకులు తాళాలు విరిగి ఉండటాన్ని గుర్తించి వెంటనే పోలీసులకు సమాచారం అందించారు. విషయం తెలుసుకున్న జిల్లా ఎస్పీ ఘటనా స్థలానికి చేరుకుని క్లూస్ టీంతో కలిసి పరిశీలించారు. ఆలయ పరిసరాల్లో ఆధారాలు సేకరించారు. ఈ ఘటనతో స్థానిక భక్తుల్లో ఆందోళన నెలకొంది. పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

## దంతాలపల్లిలో ఘనంగా పండిట్ దీన్ దయాల్ ఉపాధ్యాయ జయంతి

### అంత్యోదయమే లక్ష్యంగా కార్యకర్తలు పని చేయాలి...చీకటి మహేష్ గౌడ్



**తొలి సమయం - దంతాలపల్లి, సెప్టెంబర్ 25**

మండల కేంద్రంలోని భారతీయ జనతా పార్టీ కార్యాలయంలో పండిట్ దీన్ దయాల్ ఉపాధ్యాయ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మానుకోట జిల్లా ప్రధాన కార్యదర్శి చీకటి మహేష్ గౌడ్ ముఖ్యఅతిథిగా హాజరై దీన్ దయాల్ చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారతీయ జనసంఘ్ నిర్మాణంలో దీన్ దయాల్ పోషించిన పాత్ర మరువలేనిదన్నారు. సమాజంలో చివరి వరుసలో ఉన్న వ్యక్తి అభివృద్ధి చెందినప్పుడే దేశం అభివృద్ధి చెందుతుందనే అంత్యోదయ భావన నేటికీ ఆదర్శమన్నారు. భారతీయ సంస్కృతి, జాతీయవాదం ఆధారంగా ఆయన చూపిన ఏకాత్మ మానవతావాదం దేశానికి మార్గదర్శకమన్నారు. ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలో కేంద్ర ప్రభుత్వం అంత్యోదయ స్ఫూర్తితో పేద, రైతు, మహిళా, యువత సంక్షేమానికి అనేక పథకాలు అమలు చేస్తోందని తెలిపారు. ప్రతి కార్యకర్త దీన్ దయాల్ ఆశయాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు గుండగాని భరత్, మహిళా మోర్చా జిల్లా ఉపాధ్యక్షురాలు సారెడ్డి రాణీరెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి చిన్నాల ప్రవీణ్, నాయకులు కారిపోతుల ఉప్పలయ్య, పోలోజు భీష్మ, యువమోర్చా మండల అధ్యక్షుడు అల్లం చంద్రశేఖర్, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## కేసీఆర్ కుటుంబ సభ్యులను వేదించడానికి తెచ్చిన 134జీవో ను రద్దు చేయాలి...

### తాటికొండ సీతయ్య మాజీ బా.రా.స మండల అధ్యక్షులు

**తొలిసమయం।సూర్యాపేట । తుంగతుర్తి,25:**



రాష్ట్రజే ప్రభుత్వం 22 ఎ నిషేదిత జాబితాలో చేర్చిన భూమి సమస్యల పరిష్కారం కోసం విడుదల చేసిన జీఓ 134 ప్రత్యేకించి కేసీఆర్ కుటసభ్యులను బారాస నాయకులను వేదించడానికి తెచ్చిన జీవో లాగ ఉన్నదని, దాన్ని వెంటనే రద్దు చేయాలని అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రజల కిచ్చిన హామీలను అమలు చేయాలని, రైతులు ఎదుర్కొంటున్న విద్యుత్ సమస్యను పరిష్కరించాలని. పలు ప్రజాసమస్యల పట్ల ప్రభుత్వం మీద పోరాడుతున్నారనే కక్ష సాధింపుకే ఈ జి ఒ. తెచ్చారని అన్నారు. ప్రభుత్వం ఆవలంబిస్తున్న ప్రజా వ్యతిరేఖ విధానాలాన్నింటిని గమనిస్తున్న ప్రజలు తగిన గుణ పాఠశీ చెప్పడానికి అవకాశం కోసం ఎదురు చూస్తున్నారని అన్నారు.

## ఏఐకేఎంఎస్ జాతీయ మహాసభలను విజయవంతం చేయాలి

**తొలి సమయం/కొత్తగూడ:(మహబూబాబాద్) 25 సెప్టెంబర్ 2026**




ఏఐకేఎంఎస్ జాతీయ నాలుగో మహాసభలను విజయవంతం చేయాలని కోరుతూ మహబూబాబాద్ జిల్లా కొత్తగూడ మండలంలో నాయకులు విస్తృత ప్రచారం నిర్వహించారు. ఈ నెల 28, 29, 30 తేదీల్లో ఖమ్మం జిల్లా కేంద్రంలో జరగనున్న జాతీయ మహాసభలకు కార్మికులు, రైతులు, ప్రజలు పెద్ద సంఖ్యలో తరలిరావాలని పిలుపునిచ్చారు. డప్పుదళం కామ్రేడ్స్‌తో మండలంలోని పలు ప్రాంతాల్లో ప్రచారం నిర్వహిస్తూ మహాసభల ప్రాధాన్యతను ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో ఏఐకేఎంఎస్ మండల అధ్యక్షుడు భూక్య పూర్ణచందర్, మండల ప్రధాన కార్యదర్శి గజ్జి సోమయ్య, అరుణోదయ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఈ. శ్రీశైలం, రాజమల్లు, పార్టీ మండల కార్యదర్శి బుర్కా బుచ్చిరాములు, నిర్మల, రామ్‌సింగ్, రామ్‌చందర్ తదితరులు పాల్గొన్నారు

## డోర్నకల్ నియోజకవర్గ టాపర్‌గా దంతాలపల్లి విద్యార్థిని - గవర్నర్ చేతుల మీదుగా లక్ష బహుమతి

### -రాష్ట్ర స్థాయి గుర్తింపు సాధించిన జడ్పీహెచ్ఎస్ దంతాలపల్లి విద్యార్థిని...సిరి చందన

**తొలి సమయం - దంతాలపల్లి, సెప్టెంబర్ 25;**

మహబూబాబాద్ జిల్లా దంతాలపల్లి మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థిని డి.సిరి చందన ఘనత సాధించింది. 2025-26 విద్యా సంవత్సర 10వ తరగతి పరీక్షల్లో డోర్నకల్ నియోజకవర్గ స్థాయిలో అత్యధిక మార్కులు సాధించి ప్రథమ స్థానంలో నిలిచింది. ఈ ప్రతిభను గుర్తించిన శ్రీరామ్ ఫైనాన్స్ సంస్థ లక్ష రూపాయల నగదు బహుమతిని ప్రకటించింది. ఈ బహుమతిని 24-09-2026న హైదరాబాద్ రవీంద్రభారతిలో జరిగిన కార్యక్రమంలో తెలంగాణ గవర్నర్ శివ్ ప్రతాప్ శుక్లా




చేతుల మీదుగా అందుకుంది. ఈ సందర్భంగా శుక్రవారము దంతాలపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో ప్రధానోపాధ్యాయులు పి. వేణు మాధవ రెడ్డి ఆధ్వర్యంలో సన్మాన కార్యక్రమం నిర్వహించారు. విద్యార్థిని సిరి చందనను, ఆమె తండ్రి, అదే పాఠశాలలో ఉపాధ్యాయుడిగా పనిచేస్తున్న డి. పరాంకుశ చారి ని శాలువాలతో సన్మానించారు. అనంతరం ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ గత రెండు సంవత్సరాలుగా జిల్లా పరిషత్ ఉన్నత దంతాలపల్లి పాఠశాల 10వ తరగతి ఫలితాల్లో జిల్లాలోనే సమున్నత స్థానంలో నిలుస్తోందని, ఇది ఉపాధ్యాయుల కృషి, విద్యార్థుల పట్టుదలకు నిదర్శనమని కొనియాడారు. ఈ సంవత్సరం 10వ తరగతి చదువుతున్న విద్యార్థులు సిరి చందనను స్ఫూర్తిగా తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## విద్యార్థి ఉద్యమాల వేగుచుక్క ఏఐఎస్ఎఫ్

**90 వ వార్షికోత్సవ ముగింపు ఉత్సవాలను జయప్రదం చేయండి**

**తొలి సమయం, వనపర్తి, సెప్టెంబర్ 25**

విద్యార్థి ఉద్యమాల వేగుచుక్కఅఖిల భారత విద్యార్థి సమాఖ్య (ఏఐఎస్ఎఫ్) అని ఏ ఐ ఎస్ ఎఫ్ వనపర్తి జిల్లా ఇన్చార్జ్ రమేష్ అన్నారు. సెప్టెంబర్ 28,29,30 తేదీలలో హనుమకొండలో జరగనున్న ఏఐఎస్ఎఫ్ 90వ వార్షికోత్సవ ముగింపు ఉత్సవాల సభ గోడపత్రికలను శుక్రవారం బాలుర జూనియర్ కళాశాల మైదానంలో రాష్ట్ర ఏఐఎస్ఎఫ్ మాజీ నేత శివ ఏఐఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షుడు వంశీతో కలిసి విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అఖిల భారత విద్యార్థి సమైక్య ఏఐఎస్ఎఫ్ విద్యార్థి ఉద్యమ వేగుచుక్కన్నారు. నాడు స్వాతంత్రం కోసం బ్రిటిష్



ముష్కర్ల ను దేశము నుండి తరిమికొట్టేందుకు ఏర్పడిన మొట్టమొదటి విద్యార్థి సంఘం గా అవతరించిందన్నారు. తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటం, ప్రత్యేక తెలంగాణ మలిదశ ఉద్యమంలో కీలక పాత్ర పోషించింది అన్నారు. స్వాతంత్రం అనంతరం దేశంలో విద్యారంగ సమస్యల పై, సాంఘిక సంక్షేమ హాస్టల్లో ఏర్పాటుకై, మెస్ చార్జీల పెంపుకై , ప్రభుత్వ విద్య పరిరక్షణకై నిత్యం పోరాడుతున్న ఏకైక జాతీయ విద్యార్థి సంఘంగా ఏఐఎస్ఎఫ్ గుర్తింపు పొందింది అన్నారు. పెండింగ్లో ఉన్న స్కాలర్షిప్, ఫీజు రియంబర్స్మెంట్ వెంటనే విడుదల చేయాలని విద్యాసంస్థల్లో మౌలిక వసతులను కల్పించాలని, ఖాళీగా ఉన్న ఉపాధ్యాయ, అధ్యాపక, ఇతర సిబ్బంది పోస్టులను వెంటనే భర్తీ చేయాలని, అన్ని ప్రభుత్వ కళాశాలలో ఎన్సిసి ఏర్పాటు చేయాలని డిమాండ్ చేసారు. ఈ కార్యక్రమం లో ఏఐఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు వంశీ, ఉదయ్ నాయకులు ప్రశాంత్, రామ్ చరణ్, ప్రణీత్, నవీన్, వర్షిత్, సందీప్, విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.

## తరం మారుతోంది రాజకీయాల స్వరాలు మారుతున్నాయి

- **నేడు తరాలకు సరిపడా దోచుడు దాచుడైతే! నాడు ఏళ్ల తరబడి ఎమ్మెల్యే ఎంపీలు గా కోన సాగిన వారు విలువలు**
- **నీతి నిస్వార్థం,నిరాడంబరతకు కేర్ ఆఫ్ అడ్రస్...**

**తొలి సమయం। సూర్యాపేట । సెప్టెంబర్,24:**

ఒకప్పుడు ఎమ్మెల్యేలు కాలినడకన.. బస్సుల్లో.. సైకిళ్లపై తిరిగారు. నేడు అధికారం చుట్టూ వందల ఎకరాల చర్చ ఎందుకు?

తెలంగాణ రాజకీయాల్లో ప్రస్తుతం ఫామ్‌హౌస్‌లు, భూములు, ఆస్తులు చుట్టూ రాజకీయ పంచాయతీ నడుస్తోంది. బీఆర్ఎస్ నేతల ఆస్తులు, ఫామ్‌హౌస్‌లపై కాంగ్రెస్ నేతలు ప్రశ్నలు సంధిస్తుంటే.. కాంగ్రెస్ ప్రభుత్వంపైనా బీఆర్ఎస్ నేతలు విమర్శలు చేస్తున్నారు. తాజాగా మాజీ మంత్రి గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి ఫామ్‌హౌస్ విషయంలోనూ కాంగ్రెస్ నేతలు పర్యటించి ఆరోపణలు చేశారు.

ఈ రాజకీయ ఆరోపణలు నిజమా? కాదా? అన్నది విచారణలు, అధికారిక రికార్డులు తేల్చాల్సిన విషయం. కానీ ఈ మొత్తం చర్చ ఒక ముఖ్యమైన ప్రశ్నను మాత్రం ప్రజల ముందుకు తీసుకొచ్చింది. ప్రజల కోసం రాజకీయాల్లోకి వచ్చిన నాయకుడి జీవితం ఎలా ఉండాలి?

ఈ ప్రశ్నకు తెలంగాణ రాజకీయ చరిత్రలోనే కొన్ని గొప్ప సమాధానాలు కనిపిస్తాయి.

ఉప్పల మల్సూరు... ఎమ్మెల్యేగా ఉన్నా సామాన్యుడిగానే

సూర్యాపేట ప్రాంత రాజకీయ చరిత్రలో ఉప్పల మల్సూరు పేరు ప్రత్యేకంగా నిలుస్తుంది. ఆయన నాలుగుసార్లు ఎమ్మెల్యేగా ప్రాతినిధ్యం వహించినప్పటికీ, సాధారణ ప్రజా జీవనానికి దూరం కాలేదని ఆయన జీవనశైలి సూచనవారందరికి తెలుసు.

ఎమ్మెల్యేగా ఉన్న సమయంలో కూడా ఆయన కాలినడకనే ప్రజల్లో తిరిగేవారు, అసెంబ్లీ సమావేశాలకు మాత్రమే బస్సులో వెళ్లి వచ్చేవారు

అధికారం వచ్చింది. పదవి వచ్చింది. కానీ జీవన విధానం మాత్రం మారలేదు.

ఇది కేవలం వ్యక్తిగత నిరాడంబరత కాదు.

"ప్రజలు ఇచ్చిన పదవి.. ప్రజల కోసమే" అనే రాజకీయ సంస్కృతికి అది ఒక ప్రతీక.

గుమ్మడి నర్సయ్య... ఐదు సార్లు ఎన్నికల్లో పోటీ చేసి, నాలుగుసార్లు గెలిచినా

తెలంగాణ రాజకీయాల్లో అత్యంత నిరాడంబర ప్రజాప్రతినిధులలో గుమ్మడి నర్సయ్య పేరు తరచుగా ప్రస్తావించబడుతుంది.

సీపీఐ(ఎంఎల్) న్యూ డెమోక్రసీకి చెందిన నర్సయ్య ఐదు సార్లు ఎన్నికల్లో పోటీ చేసి ఒక్కసారి మాత్రమే ఓడిపోయారని, దాదాపు అనేక సంవత్సరాల పాటు ఎమ్మెల్యేగా ఉన్నప్పటికీ గ్రామాల్లో సైకిల్‌పై తిరిగేవారు. ఆయన ఇంట్లో కనీసం ఫ్రిజ్ కూడా లేదని, అసెంబ్లీ ఇచ్చిన ఫ్రిజ్‌ను పార్టీకి ఇచ్చారని తెలుస్తోంది.

అంటే...

ఎమ్మెల్యే పదవి ఆయన జీవన ప్రమాణాన్ని మార్చలేదు.

ప్రజలతో ఆయన సంబంధమే ఆయన రాజకీయ బలం అయింది.

సున్నం రాజయ్య... ఎమ్మెల్యే అయినా ఆర్టీసీ బస్సే

భద్రాచలం ప్రాంతానికి మూడు పర్యాయాలు ఎమ్మెల్యేగా ప్రాతినిధ్యం వహించిన సీపీఎం నేత సున్నం రాజయ్య కూడా నిరాడంబర రాజకీయానికి మరో ఉదాహరణ.

హైదరాబాద్‌కు వెళ్లేందుకు ఆయన ఆర్టీసీ బస్సులను ఉపయోగించేవారని, అసెంబ్లీకి కూడా బస్సు లేదా ఆటోలో వచ్చేవారని, ఆయనకు సొంత కారు కూడా లేదు . ఒకసారి సెక్యూరిటీ సిబ్బంది ఆయన ఆటోలో రావడంతో ఎమ్మెల్యేగా గుర్తించలేకపోయిన సంఘటనను అప్పటి తరం నాయకులకు



తెలుసు.

అది ఒక కాలం.

ఎమ్మెల్యే అంటే ప్రజల మధ్య ఉండే వ్యక్తి.

ఎమ్మెల్యే అంటే ప్రజల సమస్యలను మోసుకెళ్లే వ్యక్తి.

ఎమ్మెల్యే అంటే ప్రజలకంటే ఎత్తులో ఉండే వ్యక్తి కాదు.

అప్పుడు సైకిల్... ఇప్పుడు ఫామ్‌హౌస్ ఎందుకు?

ఇదే అసలు ప్రశ్న.

రాజకీయాల్లోకి వచ్చేది ప్రజాసేవ కోసం అయితే...

అధికారం వచ్చిన తర్వాత ఆస్తులు, భూములు, విలాసవంతమైన జీవితం గురించి ఎందుకు ఇంత పెద్ద చర్చ వస్తోంది?

ఒకప్పుడు ఎమ్మెల్యేలు

కాలినడకన తిరిగారు.

సైకిల్‌పై తిరిగారు.

ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణించారు.

ప్రజల ఇళ్లలో కూర్చున్నారు.

రైతుల పొలాల్లోకి వెళ్లారు.

ప్రజల సమస్యలను తమ సమస్యలుగా స్వీకరించారు.

ఇప్పుడు మాత్రం రాజకీయ నాయకుడి చుట్టూ కాన్వాయ్‌లు...

భద్రతా సిబ్బంది...

ఖరీదైన వాహనాలు...

విశాలమైన భవనాలు...

ఫామ్‌హౌస్‌లు...

భూముల వివాదాలు...

ఎందుకు?

ఇది కేవలం ఒక పార్టీకి సంబంధించిన ప్రశ్న కాదు.

ఇది తెలంగాణ రాజకీయ సంస్కృతికి సంబంధించిన ప్రశ్న.

ఫామ్‌హౌస్ ఉండటం నేరం కాదు... కానీ ప్రశ్నలకు సమాధానం ఉండాలి.

ఒక వ్యక్తి చట్టబద్ధంగా భూమి కొనుగోలు చేసి ఫామ్‌హౌస్ నిర్మించుకోవడం మాత్రమే నేరం కాదు.

కానీ ఒక ప్రజాప్రతినిధి ఆస్తుల విషయంలో అనుమానాలు లేదా ఆరోపణలు వస్తే---

భూమి ఎక్కడి నుంచి వచ్చింది?

కొనుగోలు ఎలా జరిగింది?

ధనం ఎక్కడి నుంచి వచ్చింది?

ప్రభుత్వ భూమి ఏమైనా ఉందా?

రికార్డులు సక్రమంగా ఉన్నాయా?

అన్న ప్రశ ప్రశ్నలకు చట్టబద్ధమైన, పారదర్శకమైన సమాధానం ఉండాలి.

ప్రస్తుతం కేసీఆర్, కేటీఆర్, హరీశ్‌రావు, సంతోష్‌రావు, జగదీశ్‌రెడ్డి తదితర బీఆర్ఎస్ నేతల ఆస్తులు, ఫామ్‌హౌస్‌లపై రాజకీయ ఆరోపణలు వినిపిస్తున్నాయి. వాటిలో ఏది వాస్తవం, ఏది రాజకీయ ఆరోపణ అన్నది సంబంధిత అధికారిక రికార్డులు, దర్యాప్తులు, న్యాయ ప్రక్రియల ఆధారంగానే నిర్ణయించాలి.

అదే సమయంలో అధికారంలో ఉన్నవారు కూడా రాజకీయ ఆరోపణలకే పరిమితం కాకుండా ఆధారాలను ప్రజల ముందు ఉంచాల్సిన బాధ్యత కలిగి ఉంటారు.

గత నాయకుల దగ్గర ఆస్తి కంటే ప్రజల విశ్వాసం ఎక్కువ

ఉప్పల మల్సూరు దగ్గర ఫామ్‌హౌస్ లేకపోవచ్చు.

గుమ్మడి నర్సయ్య దగ్గర విలాసవంతమైన కారు లేకపోవచ్చు.

సున్నం రాజయ్య దగ్గర కాన్వాయ్ లేకపోవచ్చు.

కానీ వారి దగ్గర ఒక విలువైన ఆస్తి ఉంది.

అదే ప్రజల విశ్వాసం.

అది కొనలేనిది.

అది వారసత్వంగా రాదు.

అది అధికారంతో దక్కదు.

ప్రజల కోసం జీవించినప్పుడే దక్కుతుంది.

నేటి నాయకులకు చరిత్ర చెప్పే సందేశం

రాజకీయ నాయకుడు ఎంత సంపాదించాడు అనేది మాత్రమే ప్రజలు గుర్తుంచుకోరు.

ఎలా సంపాదించాడు?

ఎలా జీవించాడు?

ఎవరికి అండగా నిలిచాడు?

పదవి పోయిన తర్వాత కూడా ప్రజలు అతని ఇంటి ముందు నిలబడ్డారా?

అన్నదే చివరికి చరిత్ర లో నిలుస్తుంది.

ఒక నాయకుడు వందల ఎకరాలు కలిగి ఉండవచ్చు.

మరొక నాయకుడు చిన్న ఇంట్లో ఉండవచ్చు.

కానీ చరిత్రలో స్థానం ఆస్తుల పరిమాణంతో రాదు.

ప్రజల హృదయాల్లో ఉన్న స్థానం ఆ నాయకుడి అసలైన సంపద.

ఇది ఒక పార్టీపై విమర్శ కాదు... రాజకీయ వ్యవస్థకు అద్దశీ.

కాంగ్రెస్ కావచ్చు.

బీఆర్ఎస్ కావచ్చు.

బీజేపీ కావచ్చు.

కమ్యూనిస్టు పార్టీ కావచ్చు.

ఏ పార్టీ అయినా ప్రజల ను ఓట్లు అడుగుతుంది.

కాబట్టి ప్రజలకు కూడా ఒక ప్రశ్న అడిగే హక్కు ఉంది.

మీరు మా ఓటుతో అధికారంలోకి వచ్చారు...

మా జీవితాలు మారాయా?

లేక మీ జీవితాలే మారాయా?

ఈ ప్రశ్నకు ప్రతి రాజకీయ నాయకుడు సమాధానం చెప్పాల్సిన సమయం వచ్చింది.

ఎందుకంటే...

ఉప్పల మల్సూరు కాలినడకన నడిచిన దారులు,

గుమ్మడి నర్సయ్య సైకిల్ తొక్కిన బాటలు,

సున్నం రాజయ్య ఆర్టీసీ బస్సులో ప్రయాణించిన రోజులు

తెలంగాణ రాజకీయాలకు ఒక అద్దం.

ఆ అద్దంలో నేటి రాజకీయ నాయకులు తమను తాము చూసుకోవాల్సిన అవసరం ఉంది.

పదవి సంపద పెంచుకోవడానికి మెట్టా?

లేక ప్రజల జీవితాలు మార్చడానికి బాధ్యతా?

ఈ ప్రశ్నకు సమాధానం చెప్పాల్సింది రాజకీయ నాయకులు మాత్రమే కాదు...

రాజకీయాలను చూస్తున్న ప్రతి పౌర సమాజం కూడా.

## మత్స్య సహకార సంఘం అధ్యక్షుడిగా గుండ రాకేష్ ముదిరాజ్

**ఉపాధ్యక్షుడిగా నర్ర చంద్రమౌళి, కార్యదర్శిగా ధోని దేవేందర్**

**తొలిసమయం, పర్వతగిరి సెప్టెంబర్ 24**

మండలంలోని ఏనుగల్లు గ్రామంలో మత్స్య పారిశ్రామిక సహకార సంఘం పాలక మండలి ఎన్నికలు గురువారం నిర్వహించారు. సంఘం పాలక మండలి కోసం మొత్తం 19 మంది అభ్యర్థులు పోటీ చేయగా, సభ్యులు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఎన్నికల అనంతరం తొమ్మిది మంది పాలక మండలి సభ్యులుగా ఎన్నికయ్యారు. ఎన్నికల్లో గుండ రాకేష్, నర్ర చంద్రమౌళి, చెట్టబోయిన పెద్దవెంకన్న, తోట కుమార స్వామి, తోట వీరశేఖర్, మొద్దు దేవేందర్, ధోని దేవేందర్, ధోని నరేందర్, హేమ దేవేందర్లు పాలక మండలి సభ్యులుగా ఎన్నికయ్యారు. అనంతరం నూతన పాలక మండలి సభ్యుల సమావేశంలో అధ్యక్షుడిగా గుండ రాకేష్, ఉపాధ్యక్షుడిగా నర్ర చంద్రమౌళి, కార్యదర్శిగా ధోని దేవేందర్‌లు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. దీంతో ఏనుగల్లు మత్స్య పారిశ్రామిక సహకార సంఘానికి నూతన పాలకవర్గం ఏర్పడింది. నూతన పాలకవర్గం సంఘం అభివృద్ధికి కృషి చేయడంతో పాటు మత్స్యకారుల సంక్షేమం, వారి సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యం ఇవ్వాలని సభ్యులు ఆకాంక్షించారు. నూతనంగా ఎన్నికైన అధ్యక్షుడు, ఉపాధ్యక్షుడు, కార్యదర్శి, పాలక మండలి సభ్యులకు సంఘం సభ్యులు అభినందనలు తెలిపారు.

## భగత్ సింగ్ ఒక విప్లవ మార్పుకు సంకేతం - ప్రజా సంఘాల నాయకులు

**---తొర్రూర్ లో భగత్ సింగ్ 119వ జయంతి వేడుకలు**




**తొలి సమయం - తొర్రూరు, సెప్టెంబర్ 25;**
అతి చిన్న వయసులోనే దేశ స్వాతంత్ర్యం కోసం తన నిండు జీవితాన్ని అంకితం చేసిన షహీద్ భగత్ సింగ్ ఒక విప్లవ మార్పుకు సంకేతమని ఉపాధ్యాయ దర్శిని ఎడిటోరియల్ బోర్డు సభ్యులు సూరం ఉపేందర్ రెడ్డి,టియుసిఐ మహబూబాబాద్ జిల్లా అధ్యక్షులు కొత్తపల్లి రవి, ఏఐపికేఎంఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి ముంజంపల్లి వీరన్న అన్నారు.షహీద్ భగత్ సింగ్ 119వ జయంతి సందర్భంగా సెప్టెంబర్ 22 నుంచి 28 వరకు సభలు, సమావేశాలు నిర్వహించాలని రాష్ట్ర కమిటీలు పిలుపునిచ్చాయని తెలిపారు. అందులో భాగంగా తొర్రూరు ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ లో పివైఎల్ తొర్రూరు డివిజన్ కార్యదర్శి ధరావత్ సంతోష్ కుమార్ అధ్యక్షతన భగత్ సింగ్ జయంతి సభ నిర్వహించారు.ఈ సభకు ముఖ్య అతిథులుగా హాజరైన నాయకులు మాట్లాడుతూ 23 ఏళ్ల చిరుప్రాయంలోనే బ్రిటిష్ సామ్రాజ్యాన్ని గడగడలాడించిన వీరుడు భగత్ సింగ్ అని కొనియాడారు. మతం, కులం, ప్రాంతం పేరుతో విభజనకు వ్యతిరేకంగా ఆయన అనేక రచనలు చేశారని గుర్తు చేశారు.అనంతరం నాయకులు మాట్లాడుతూ నేటి యువత భగత్ సింగ్ స్ఫూర్తితో నిరుద్యోగం, పేదరికం, వలసలకు వ్యతిరేకంగా పోరాడాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో రైతు సంఘం డివిజన్ అధ్యక్షులు ఊడుగుల రాములు,టియుసిఐ జిల్లా నాయకులు చింతా నవీన్, పాడియ బీకు, మల్లికంటి వెంకన్న, గుండాల సోమనర్సయ్య, బొమ్మరబోయిన కుమార్, అనిల్, సురేష్, ధర్మయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఇనుగుర్తి, మట్టే వాడ గ్రామాల్లో సుడిగాలి పర్యటన

- ఎస్ ఐ ఆర్ సవరణ, హియరింగ్స్ రీ సర్వే పై తహసిల్దార్లతో సమాలోచన
- విద్యా బోధనలు డైట్ మెను , యూనిఫామ్స్ , టెక్స్ట్ బుక్స్ గురించి అడిగి తెలుసుకొని యూనిఫామ్స్ అందజేత..
- కలెక్టర్ స్నేహ శబరిష్..





**తొలి సమయం,మహబూబాంబాద్/ సెప్టెంబర్ 24**
ఇనుగుర్తి మండలం చిన్న ముప్పారం, గూడూరు మండలం మట్టేవాడ గ్రామాలలో విస్తృతంగా పర్యటించారు, ఈ సందర్భంగా కలెక్టర్ చిన్న ముప్పారంలో కొనసాగుతున్న ఎస్ఐఆర్ సవరణ, హియరింగ్స్, రీ సర్వే గురించి తహసిల్దార్, సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ కార్యక్రమంలో భాగంగా ఓటరు జాబితా మ్యాపింగ్, మార్పులు, చేర్పులు, కొత్త ఓటరు నమోదు కార్యక్రమాలను ఎన్నికల కమిషన్ సూచించిన ప్రకారం జిల్లాలో షెడ్యూల్ ప్రకారం కొనసాగుతుందని, ఓటరూ జాబితాలో పేర్లు మ్యాపింగ్ కోసం ఇప్పటికే నోటీసులు అందుకున్న వారికి హియరింగ్ నిర్వహించడం జరుగుతుందని అందులో ఎన్నికల కమిషన్ 11 రకాల గుర్తింపు కార్డులను చూపించి మ్యాపింగ్ చేసుకోవాలని తెలిపారు, ఇంకా స్పందించని ఓటరు లను చైతన్యపరిచి మ్యాపింగ్ చేసుకునే విధంగా చర్యలు తీసుకోవాలని అన్నారు, జిల్లాలో 70 గ్రామాలు రీ సర్వేకు ఎంపికైన సర్వే కొనసాగుతుందని, ప్రభుత్వ భూములు, ఆబాది, పట్టా భూములను సర్వే జరుగుతుందని ప్రభుత్వ నిబంధనలు ప్రకారం పక్కాగా సర్వేను కొనసాగించాలని సూచించారు. అనంతరం గూడూరు మండలం, మట్టేవాడ గ్రామంలో ఉన్నా గిరిజన ఆశ్రమ ఉన్నత పాఠశాల (బాలురు) ఆకస్మికంగా తనిఖీ చేసి పిల్లలకు అందిస్తున్న విద్యా బోధనలు, డైట్ మెనూ, యూనిఫార్మ్, టెస్ట్ బుక్కు, తదితర వివరాలను పిల్లలను అడిగి తెలుసుకుని స్వయంగా పరిశీలించి పిల్లలకు యూనిఫామ్ లు అందజేశారు, పిల్లలతో మాట్లాడుతూ వారి యొక్క విద్య సామర్థ్యాలను పరిశీలించారు, పిల్లలకు నాణ్యమైన ఆహారాన్ని అందించాలని, పక్కాగా డైట్ మెనూ పాటించాలని, క్రమం తప్పకుండా షెడ్యూల్ ప్రకారం వైద్య పరీక్షలు పిల్లలకు, భోజనం సిద్ధం చేసే సిబ్బందికి నిర్వహించాలని, సిబ్బంది, ఉపాధ్యాయులు, పిల్లల హాజరు వివరాలను వంద శాతం నమోదు అయ్యేవిధంగా చూడాలని, టెస్ట్ బుక్కులు, యూనిఫార్ములు అందించాలని, ఇంగ్లీష్ భాష తోపాటు ఇతర సబ్జెక్టులపై క్లుప్తంగా అర్థమయ్యే విధంగా పిల్లలకు డిజిటల్ తరగతులను నిర్వహించాలని, పిల్లలకు అందించే ఆహారం, వసతి, సౌకర్యాలపై నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు, ఈ పర్యటనలో కలెక్టర్ వెంట గిరిజన సంక్షేమ శాఖ అధికారి దేశీ రామ్ నాయక్, ఇనుగుర్తి, గూడూరు తహసిల్దార్లు శ్రీనివాస్, నాగ భవాని, సంబంధిత అధికారులు ఉన్నారు.

## ఓబీసీ సెల్ మండల అధ్యక్షులు , కార్యదర్శులుగా నోముల అశోక్ యాదగిరి కిరణ్ నియామకం

**తొలి సమయం/కొత్తగూడ ( మహబూబాబాద్) 25 సెప్టెంబర్ 2026**




కొత్తగూడ: మహబూబాబాద్ జిల్లా కొత్తగూడ మండల కాంగ్రెస్ పార్టీ ఓబీసీ సెల్ అధ్యక్షుడిగా నోముల అశోక్, మండల ప్రధాన కార్యదర్శిగా యాదగిరి కిరణ్ నియమితులయ్యారు. పార్టీ బలోపేతానికి చురుకుగా పనిచేస్తున్న నాయకులకు ఓబీసీ సెల్‌లో కీలక బాధ్యతలు అప్పగించారు.
పార్టీ కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొంటూ కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేస్తున్న యాదగిరి కిరణ్‌కు మండల ప్రధాన కార్యదర్శి బాధ్యతలు అప్పగించడంపై పార్టీ నాయకులు, కార్యకర్తలు హర్షం వ్యక్తం చేస్తూ శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా యాదగిరి కిరణ్ మాట్లాడుతూ తనపై నమ్మకంతో బాధ్యతలు అప్పగించిన పార్టీ నాయకత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. తన నియామకానికి సహకరించిన మంత్రి సీతక్కతో పాటు మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. మండలంలోని ఓబీసీ వర్గాల సమస్యలను పార్టీ నాయకత్వం దృష్టికి తీసుకెళ్లి వాటి పరిష్కారానికి కృషి చేస్తానని, కాంగ్రెస్ పార్టీని మండలంలో మరింత బలోపేతం చేసేందుకు తనవంతు కృషి చేస్తానని కిరణ్ తెలిపారు.

# గుండ్ల సింగారం బ్రిడ్జి పనుల్లో భద్రత ఎక్కడ?

- నిజాం కాలం నాటి వంతెనకు పునరుద్ధరణ పనులు.. రక్షణ చర్యలు లేక బూడిద లోడు లారీ ఏటిలోకి
- అధికారుల పర్యవేక్షణ లోపమా? గుత్తేదారు నిర్లక్ష్యమా? ప్రాణనష్టం జరిగి ఉంటే బాధ్యత ఎవరిది?లిఅని ప్రజల నుంచి వినపడుతున్న ప్రశ్నలు




**తొలి సమయం,సూర్యాపేట జిల్లా, నూతనకల్, సెప్టెంబర్,24:**
నూతనకల్ మండలం గుండ్ల సింగారం సమీపంలోని పురాతన వంతెన ప్రస్తుతం పునరుద్ధరణ పనుల్లో ఉంది. నిజాం కాలం నాటి ఈ వంతెనకు పునరుద్ధరణ పనులకు టెండర్ ఖరారై పనులు ప్రారంభమైనప్పటికీ.. పనులు జరుగుతున్న తీరుపై వాహనదారులు, స్థానికుల్లో ఆందోళన వ్యక్తమవుతోంది.
పునరుద్ధరణ పనులు చేపడుతున్న సమయంలో వంతెనపై రాకపోకలు కొనసాగుతున్న వాహనదారుల భద్రతకు తగిన రక్షణ చర్యలు, హెచ్చరిక బోర్డులు, బ్యారికేడ్లు, రాత్రివేళలలో కనిపించే సూచికలు ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉంది. అయితే ఇవి సరైన స్థాయిలో లేకపోవడం వల్ల ప్రమాదాలకు అవకాశం ఏర్పడుతోందన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి.

**బూడిద లోడు లారీ ఏటిలోకి..**

ఇటీవల వంతెన వద్ద రాకపోకలు సాగిస్తున్న ఓ బూడిద లోడు లారీ ప్రమాదవశాత్తు అదుపుతప్పి ఏటిలో పడిపోయిన ఘటన కలకలం రేపింది.
అదృష్టవశాత్తూ ఈ ఘటనలో ప్రాణనష్టం జరగలేదు. అయితే ఇదే ప్రమాదంలో వాహనంలో ఉన్న వ్యక్తుల ప్రాణాలకు ముప్పు ఏర్పడి ఉంటే పరిస్థితి ఎలా ఉండేదన్న ప్రశ్న ఇప్పుడు స్థానికులను కలవరపెడుతోంది.
ప్రాణనష్టం జరగలేదు కాబట్టి సమస్య ముగిసిపోయిందా? లేదంటే...ప్రాణనష్టం జరగకముందే ప్రమాదానికి దారితీస్తున్న పరిస్థితులను అధికారులు గుర్తించి చర్యలు తీసుకోవాలా? అనేదే అసలు ప్రశ్న.
పనులు జరుగుతున్న చోట భద్రతా చర్యలు ఎవరి బాధ్యత?
ప్రభుత్వ నిధులతో చేపట్టే నిర్మాణ, పునరుద్ధరణ పనుల్లో నాణ్యత ఎంత ముఖ్యమో.. పనులు జరుగుతున్న సమయంలో ప్రజలు, వాహనదారుల భద్రత కూడా అంతే ముఖ్యమైనది.
పనులు చేపడుతున్న ప్రాంతంలో వాహనాల రాకపోకలు కొనసాగుతున్నప్పుడు ముందస్తు హెచ్చరికలు, తగిన బ్యారికేడ్లు, ప్రమాద సూచికలు, అవసరమైన చోట ప్రత్యామ్నాయ మార్గాలు ఏర్పాటు చేయడం వంటి చర్యలపై సంబంధిత అధికారులు దృష్టి పెట్టాల్సిన అవసరం ఉంది.
అవి లేకపోతే చిన్నపాటి పొరపాటు కూడా పెద్ద ప్రమాదానికి దారితీసే అవకాశం ఉంటుంది.
అధికారుల పర్యవేక్షణ ఎక్కడ?
పనులు గుత్తేదారు నిర్వహిస్తున్నప్పటికీ, ప్రభుత్వ శాఖకు చెందిన సంబంధిత అధికారులు పనుల పురోగతి, నాణ్యత, భద్రతా ప్రమాణాలను పర్యవేక్షించాల్సి ఉంటుంది.
అందుకే ఇప్పుడు స్థానికుల నుంచి పలు ప్రశ్నలు వినిపిస్తున్నాయి.
పనులు ప్రారంభించే ముందు ట్రాఫిక్ భద్రతా చర్యలు పరిశీలించారా?
వాహనదారులకు సరైన హెచ్చరికలు ఇచ్చారా?
ప్రమాదకర ప్రాంతాల్లో బ్యారికేడ్లు ఏర్పాటు చేశారా?
పనుల సమయంలో సంబంధిత అధికారులు క్రమం తప్పకుండా తనిఖీలు చేస్తున్నారా?
నిర్మాణ పనుల్లో నాణ్యతా ప్రమాణాలు పాటిస్తున్నారా?
ఈ ప్రశ్నలకు సంబంధిత అధికారులు స్పష్టమైన సమాధానం ఇవ్వాల్సిన అవసరం ఉంది.
గుత్తేదారు అలసత్వమా? అధికారుల నిర్లక్ష్యమా?
ప్రమాదం జరిగినంత మాత్రాన అది గుత్తేదారు నిర్లక్ష్యమేనని లేదా అధికారుల తప్పిదమేనని తేల్చడం సరైంది కాదు.
కానీ ప్రమాదానికి దారితీసే పరిస్థితులు ముందే కనిపిస్తున్నప్పుడు వాటిని నివారించేందుకు అవసరమైన చర్యలు తీసుకున్నారా? అన్నది మాత్రం పరిశీలించాల్సిన అంశం.
గుత్తేదారు తన బాధ్యతను నిర్వర్తించారా?
అధికారులు పర్యవేక్షణ చేశారా?
భద్రతా నిబంధనలు అమలయ్యాయా?
అన్న అంశాలపై ఉన్నతాధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలన చేయాల్సిన అవసరం ఉంది.
ప్రాణం పోయిన తర్వాత విచారణ ఎందుకు?
ప్రతి ప్రమాదం తర్వాత సాధారణంగా ఒక మాట వినిపిస్తుంది---
"విచారణ చేస్తాం.. బాధ్యులపై చర్యలు తీసుకుంటాం."
కానీ ప్రజలు కోరుకునేది ప్రమాదం జరిగిన తర్వాత చర్యలు కాదు.
ప్రమాదం జరగకుండా ముందస్తు చర్యలు.
గుండ్ల సింగారం వంతెన వద్ద జరిగిన లారీ ప్రమాదంలో ప్రాణనష్టం జరగకపోవడం అదృష్టమే. కానీ ఈ ఘటనను అధికారులు ఒక హెచ్చరికగా తీసుకోవాల్సిన అవసరం ఉంది.
రేపు ఇదే ప్రాంతంలో మరో వాహనం ప్రమాదానికి గురై ప్రాణనష్టం జరిగితే...
అప్పుడు బాధ్యత ఎవరిది?
గుత్తేదారుదా?
పర్యవేక్షణలో ఉన్న అధికారులదా?
లేక ప్రమాదం జరిగే అవకాశం తెలిసినా చర్యలు తీసుకోని వ్యవస్థదా?
ఇది కేవలం ఒక వంతెన సమస్య కాదు
గుండ్ల సింగారం వంతెన పునరుద్ధరణ పనులు నాణ్యతతో, నిబంధనల ప్రకారం, నిర్ణీత గడువులో పూర్తి కావడం ఎంత అవసరమో.. అంతకంటే ముఖ్యంగా పనులు పూర్తయ్యే వరకు ప్రజల ప్రాణాలకు రక్షణ కల్పించడం కూడా అవసరం.
ప్రభుత్వం కోట్ల రూపాయలు ఖర్చు చేసి వంతెనను పునరుద్ధరిస్తే.. ఆ వంతెనపై ప్రయాణించే ప్రజల భద్రతకు కూడా అంతే ప్రాధాన్యత ఇవ్వాలి.
అభివృద్ధి పనులు ప్రజల కోసం..
ప్రజల ప్రాణాలను పణంగా పెట్టి కాదు.
కాబట్టి సంబంధిత ఉన్నతాధికారులు గుండ్ల సింగారం వంతెన పునరుద్ధరణ పనులను తక్షణమే పరిశీలించి, పనుల నాణ్యత, భద్రతా చర్యలు, గుత్తేదారు పనితీరు, అధికారుల పర్యవేక్షణపై సమగ్రంగా తనిఖీ చేయాలని స్థానికులు కోరుతున్నారు.
ప్రాణనష్టం జరిగిన తర్వాత బాధ్యత నిర్ణయించడం కంటే..
ప్రాణనష్టం జరగకుండా బాధ్యతగా వ్యవహరించడమే అధికార యంత్రాంగం అసలు కర్తవ్యం.

# పెరిగిపోతున్న జర్నలిస్టుల మరణాలు

- వృత్తిపరమైన ఒత్తిడులే కారణం
- జర్నలిస్టుల సమస్యలపై సమగ్ర అధ్యయనం చేయించాలి
- వారి సంక్షేమం దిశగా నిర్దిష్ట చర్యలు తీసుకోవాలి
- రామగుండం, అంతర్గాం ప్రెస్ క్లబ్ ల ప్రారంభోత్సవంలో
- డబ్ల్యూజేఐ రాష్ట్ర ఉపాధ్యక్షుడు తాడూరు కరుణాకర్




**తొలి సమయం ,కరీంనగర్/రామగుండం, సెప్టెంబర్ 25:**
రాష్ట్రంలో జర్నలిస్టులు తీవ్రమైన ఒత్తిడికి లోనవుతున్నారని, ఫలితంగా ఆకస్మిక మరణాలకు గురవుతున్న ఘటనలు పెరిగిపోతున్నాయని వర్కింగ్ జర్నలిస్ట్ ఆఫ్ ఇండియా రాష్ట్ర ఉపాధ్యక్షుడు తాడూరు కరుణాకర్ ఆవేదన వ్యక్తం చేశారు.శు క్రవారం పెద్దపెల్లి జిల్లా రామగుండం, అంతర్గాం ప్రెస్ క్లబ్ లను ఆయన యూనియన్ రాష్ట్ర కార్యదర్శి శివనాద్రి ప్రమోద్ కుమార్ తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గ్రామీణ జర్నలిస్టుల స్థితిగతులను ప్రభుత్వంపరిశీలించి, వారి సంక్షేమానికి సంబంధించిన చర్యలు సత్వరం తీసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. పాత్రికేయ వృత్తిలో పెరిగిన పోటీ తత్వం, యాజమాన్యాల ఒత్తిళ్లు జర్నలిస్టు వృత్తిని కత్తిమీద సాములా మార్చి వేశాయని అన్నారు. అటు ప్రభుత్వానికి ఇటు ప్రజలకు మధ్య వారధిలా పని చేస్తున్న జర్నలిస్టులు యాజమాన్యాల నుండి వేతనాలు లేక, ప్రభుత్వ సంక్షేమ ఫలాలు అందక వెట్టి చాకిరి వ్యవస్థలోమగ్గిపోవాల్సిన పరిస్థితులు ఏర్పడ్డాయని అన్నారు.రాష్ట్రంలో పత్రికా రంగం, ఆ రంగంపై ఆధారపడి పనిచేస్తున్న జర్నలిస్టుల స్థితిగతులపై ప్రభుత్వం అధ్యయనం చేయించాలని వారికి మెరుగైన సౌకర్యాలు కల్పించే దిశగా చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు. గ్రామీణ పట్టణ, ప్రాంతాల్లో పనిచేస్తున్న జర్నలిస్టుల్లో నూటికి 90 శాతం దారిద్ర్య రేఖకు దిగువన ఉన్నవారే కావడంతో వారి సంక్షేమం కోసం ఒక సమగ్ర చట్టాన్ని తీసుకురావాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు. ప్రభుత్వాలు మారుతున్నప్పుడల్లా విధానాలు మారుతుండడంతో, జర్నలిస్టులకు సంబంధించి నివేషణ స్థలాల జీవోలు, జీవిత బీమాకు సంబంధించిన ఉత్తర్వులు ఊసుకు లేకుండా పోతున్నాయని ఆయన తెలిపారు. ప్రభుత్వం కేవలం అక్రిడికేషన్లు జారీ చేసి చేతులు దులుపుకుంటే సరిపోదని,ారి సంక్షేమానికి అవసరమైన చర్యలు నిర్దిష్ట పద్ధతిలో సాగేందుకు వీలుగా చట్టం తీసుకురావాలని కోరారు.మాంచెసస్టర్ ఆఫ్ ఇండియాగా పిలవబడుతున్న రామగుండం పారిశ్రామిక ప్రాంతంలో వర్కింగ్ జర్నలిస్ట్ ఆఫ్ ఇండియా అనుబంధంగా రామగుండం,అంతర్గాం ప్రాంతాలలో డబ్ల్యూజేఐ అనుబంధంగా ప్రెస్ క్లబ్ ల ఏర్పాటుకు స్థానిక పాత్రికేయులు ముందుకు రావడం అభినందనీయమన్నారు. దీనికోసం విశేషంగా కృషి చేసిన పంజాల రాధాస్వామి గౌడ్ ను ఆయన అభినందించారు. త్వరలో గోదావరిఖని కేంద్రంలోనూ డబ్ల్యూజేఐ ఆధ్వర్యంలో ప్రెస్ క్లబ్ ఏర్పాటుకు సన్నాహాలు చేస్తున్నట్లు చెప్పారు. వర్కింగ్ జర్నలిస్టులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి వర్కింగ్ జర్నలిస్ట్ ఆఫ్ ఇండియా నిరంతరం పనిచేస్తుందని హామీ ఇచ్చారు. సభ్యుల సంఖ్యను ప్రామాణికంగా చూపి, తమ సొంత ప్రయోజనాలను చక్కన పెట్టుకునే నాయకత్వాలకు భిన్నంగా డబ్ల్యూజేఐ పని చేస్తుందని తెలిపారు. తమ హక్కుల సాధన కోసం, రాష్ట్రంలోని జర్నలిస్టులు ఐక్యంగా ముందుకు రావాల్సిన తరుణం ఏర్పడిందని అన్నారు. అంతర్గాం, రామగుండం ప్రెస్ క్లబ్ ల అధ్యక్షుడు పంజాల రాధాస్వామిగౌడ్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో అంతర్గాం సర్పంచి ఆంబోతు రవికుమార్, గోలివాడ సర్పంచి కొలిపాక చంద్రారెడ్డి, డీసీసీ అధికార ప్రతినిధి పూదరి సత్తయ్య గౌడ్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు సింగం కిరణ్ కుమార్ గౌడ్, మాజీ కార్పొరేటర్ కన్నూరి సతీష్ కుమార్, గౌడ సంఘం నాయకులు సింగం సత్తయ్య గౌడ్, బందారపు బుగ్గరాములు గౌడ్, కాంగ్రెస్ నాయకులు బొడ్డు లింగ మూర్తి, ఆవుల గోపాల్ యాదవ్, గౌస్ పాషా, గౌస్ బాబా, అప్పాసి శ్రీనివాస్, ప్రెస్ క్లబ్ సభ్యులు కాంపల్లి మల్లికార్జునస్వామి, దాసరి విష్ణు కుమార్, పల్లికొండ మధుకర్, తగురం కరుణాకర్, ఆరెపల్లి క్రాంతి కిరణ్, పూసాల రవి, కంది నాగరాజు, తూండ్ల శ్రీనివాస్ పటేల్, నగునూరి రాజయ్య గౌడ్, గౌడ సతీష్ కుమార్, కాసర్ల శంకర్, నంది సంతోష్ లు పాల్గొన్నారు.

# కొత్తగూడ అభివృద్ధికి రూ.14.65 కోట్ల నిధులు

**మంత్రి సీతక్క చిత్రపటానికి కాంగ్రెస్ శ్రేణుల పాలాభిషేకం**



**తొలి సమయం/కొత్తగూడ: (మహబూబాబాద్):25 సెప్టెంబర్ 2026**
కొత్తగూడ మండల అభివృద్ధికి రూ.14.65 కోట్ల నిధులు మంజూరు కావడంతో కాంగ్రెస్ శ్రేణుల్లో హర్షం వ్యక్తమైంది. ఈ నిధులతో మండలంలోని వివిధ గ్రామాల్లో సీసీ రోడ్లు, డ్రైనేజీల నిర్మాణంతో పాటు ప్రజలకు అవసరమైన పలు మౌలిక వసతుల అభివృద్ధి పనులు చేపట్టనున్నారు.మండల అభివృద్ధికి నిధులు మంజూరు చేయడంలో కృషి చేసిన పంచాయతీరాజ్ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్కకు కృతజ్ఞతలు తెలుపుతూ.. కొత్తగూడ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బానోతు రూప్‌సింగ్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు మంత్రి సీతక్క చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ.. కొత్తగూడ మండల అభివృద్ధికి భారీగా నిధులు మంజూరు చేయడం పట్ల సంతోషం వ్యక్తం చేశారు. గ్రామాల్లో మౌలిక వసతులు మెరుగుపడటంతో ప్రజలకు ప్రయోజనం కలుగుతుందని పేర్కొన్నారు. మండలంలోని ఇంకా పరిష్కరించాల్సిన సమస్యలను దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వం మరిన్ని నిధులు కేటాయించి అభివృద్ధికి సహకరించాలని కోరారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## సీనియర్ జర్నలిస్టు కేవీకి కాళోజీ సాహితీ పురస్కారం.

**తొలి సమయం, ఇల్లందు;సెప్టెంబర్, 25:**



ఇల్లందు: పత్రికా రంగంలో దాదాపు నాలుగు దశాబ్దాలుగా జర్నలిస్టుగా సేవలందిస్తున్న ఇల్లందు సీనియర్ జర్నలిస్టు కొత్త వెంకటేశ్వర్లు (కేవీ)కు కాళోజీ సాహితీ పురస్కారం లభించింది. జాతీయ స్వచ్ఛంద సంస్థ తెలుగు వెలుగు సాహితీ వేదిక ఈ పురస్కారాన్ని ప్రకటించింది. ఈ నెల 27న వరంగల్‌లో నిర్వహించనున్న తెలుగు భాషా, సాహిత్య, సాంస్కృతిక ఉత్సవాల్లో కొత్త వెంకటేశ్వర్లుకు కాళోజీ సాహితీ పురస్కారాన్ని అందజేయనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. సుదీర్ఘకాలంగా పత్రికా రంగంలో కొనసాగుతూ అందించిన సేవలకు గుర్తింపుగా ఈ పురస్కారం లభించడం పట్ల జర్నలిస్టు వర్గాలు, సాహితీ అభిమానులు హర్షం వ్యక్తం చేశారు.

## మృతుడి కుటుంబానికి టీడీపీ నాయకుల పరామర్శ.



**తొలి సమయం, ఇల్లందు;సెప్టెంబర్, 25:**

ఇల్లందు: ఇల్లందు మున్సిపాలిటీ పరిధిలోని 14వ వార్డుకు చెందిన సలవాది బాబు ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. ఈ నేపథ్యంలో ఆయన దశదిన కర్మల సందర్భంగా టీడీపీ నియోజకవర్గ కన్వీనర్ ముద్రగడ వంశీ, పార్టీ నాయకులతో కలిసి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ సందర్భంగా కుటుంబానికి 50 కిలోల బియ్యం, 25 కిలోల చికెన్, నిత్యావసర సామగ్రి అందజేశారు. భవిష్యత్తులోనూ కుటుంబానికి అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. కార్యక్రమంలో సర్పంచ్ చాందావత్ రమేష్ బాబు, టీడీపీ సీనియర్ నాయకులు కార్ నరసన్న, పట్టణ ఉపాధ్యక్షులు దాసరి గోపాలకృష్ణ, నాయకులు అప్పాల రాకేష్, దేవరకొండ నవీన్, బాసాని నవీన్ కుమార్, తమనబోయిన భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

## ఏఐకేఎంఎస్ జాతీయ మహాసభల పోస్టర్ ఆవిష్కరణ.



**తొలి సమయం, ఇల్లందు;సెప్టెంబర్, 25:**

ఇల్లందు; ఇల్లందు మండలం పోచారం పంచాయతీ అమర్సింగ్ తండాలో ఏఐకేఎంఎస్ జాతీయ 4వ మహాసభల పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ నెల 28, 29, 30 తేదీల్లో ఖమ్మంలో జరిగే మహాసభలను జయప్రదం చేయాలని నాయకులు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా పి. వై. ఎల్. రాష్ట్ర నాయకులు కామ్రేడ్ మోతిలాల్ మాట్లాడుతూ రైతులు, కూలీలు ఐక్యంగా రైతాంగ సమస్యలపై పోరాడాలని అన్నారు. రైతులకు గిట్టుబాటు ధరలు కల్పించాలని, స్వామినాథన్ కమిషన్ సిఫార్సులను అమలు చేయాలని డిమాండ్ చేశారు. రైతులు, కూలీలు, కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని మహాసభలను విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో గ్రామ నాయకులు వాంకుడోతు రవి, పి. వై. ఎల్. నా యకులు వీరేష్, వార్డు సభ్యుడు విజయ, శంకర్, మోతిలాల్, చందర్, లింగ, భాస్కర్, బోడ సక్రు, కస్నా, రెడ్డి, బోడ గోపి, గాంధీ తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత యూనిఫామ్‌తో విద్యార్థుల్లో సమానత్వం.



**తొలి సమయం, టేకులపలి;సెప్టెంబర్, 25:**

టేకులపల్లి, వాగొడ్డు తండా ఎంపీపీఎస్ పాఠశాలలో శుక్రవారం విద్యార్థులకు తెలంగాణ ప్రభుత్వం అందిస్తున్న ఉచిత యూనిఫామ్, టై, బెల్ట్‌లను పంపిణీ చేశారు. ప్రధానోపాధ్యాయులు భూక్యా వీరన్న అధ్యక్షతన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా తెలంగాణ దివ్యాంగ ఉద్యోగ ఉపాధ్యాయ సంఘం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రధాన కార్యదర్శి బాణోతు లక్ష్మ మాట్లాడుతూ, ఉచిత యూనిఫామ్ ద్వారా విద్యార్థుల్లో సమానత్వం, ఐక్యత, క్రమశిక్షణ, ఆత్మవిశ్వాసం పెంపొందుతాయని అన్నారు. ప్రభుత్వ సౌకర్యాలను సద్వినియోగం చేసుకుని కష్టపడి చదివి ఉన్నత లక్ష్యాలను సాధించాలని విద్యార్థులకు సూచించారు

ప్రధానోపాధ్యాయులు భూక్యా వీరన్న మాట్లాడుతూ విద్యార్థుల విద్యాభివృద్ధికి ప్రభుత్వం అందిస్తున్న సౌకర్యాలను వారికి అందేలా పాఠశాల తరఫున కృషి చేస్తున్నామని తెలిపారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు మాలోత్ రాణి, మాలోత్ చైతన్య, లకావత్ భానుప్రియ, విద్యార్థులు పాల్గొన్నారు.

## శ్రీ రాచన్న స్వామిని దర్శించుకున్న ఎంపీ సురేష్ కుమార్ షెట్కార్

జహీరాబాద్ పార్లమెంట్ నియోజకవర్గం సభ్యులు సురేష్ కుమార్ షెట్కార్, మాజీ మంత్రి చంద్రశేఖర్ తో కలిసి శుక్రవారం సుప్రసిద్ధ పుణ్య క్షేత్రమైన బడంపేట గ్రామ శివారులో వెలసిన శ్రీ రాచన్న స్వామిని దర్శించుకొన్నారు. ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు చెల్లించుకున్నారు. స్వామివారి కృప కటాక్షాలు ప్రజలందరిపై ఉండాలని, ప్రతి కుటుంబం ఎల్లప్పుడు సుఖ సంతోషాలతో, ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని ఎంపీ స్వామి వారికి మొక్కుకున్నారు. అంతకు ముందు ఆలయ అధికారులు, అర్చక బృందం సభ్యులు సురేష్ కుమార్ షెట్కార్ కు పూర్ణకుంభంతో ఘనంగా స్వాగతం పలికారు. ఆలయ కమిటీ సభ్యులు సురేష్ కుమార్ ను, పూల మాలలు, శాలువాతో సత్కారించారు. కార్యక్రమంలో ఆత్మ కమిటీ చైర్మన్ రామలింగారెడ్డి, మున్సిపల్ చైర్మన్ అశోక్ కుమార్, సిడిసి చైర్మన్ ముబీన్ , బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అర్షద్ అలీ, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సువర్ణ మల్లన్న పాటిల్, మహిళ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు ఆస్మా తబస్సుమ్, నాయకులు హనుమంత్ రావు పాటిల్, శ్రీనివాస్ రెడ్డి, ఉజ్వల్ రెడ్డి, మహంకాల్ సుభాష్, తదితరులు పాల్గొన్నారు.

# భూ సమస్యపై కదిలిన యంత్రాంగం

- హైకోర్టు ఆదేశాలతో సర్వే.. సరిహద్దుల గుర్తింపును పరిశీలించిన కలెక్టర్ అంకిత్.
- 549, 618 సర్వే నంబర్లపై వివాదం.. సాగుదారుల ఆందోళనకు తెరపడేనా?.



**తొలి సమయం, ఇల్లందు;సెప్టెంబర్, 25:**

ఇల్లందు: భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఇల్లందు పట్టణ శివారు ప్రాంతంలో ఇంటిగ్రేటెడ్ స్కూల్ నిర్మాణానికి నిర్దేశించిన భూమికి సంబంధించిన వివాదంపై రెవెన్యూ యంత్రాంగం క్షేత్రస్థాయిలో సర్వే చేపట్టింది. హైకోర్టు ఆదేశాల నేపథ్యంలో రెండు రోజులుగా కొనసాగుతున్న సంయుక్త భూ సర్వే ప్రక్రియను జిల్లా కలెక్టర్ అంకిత్ పరిశీలించి అధికారుల నుంచి వివరాలు తెలుసుకున్నారు.

ఇంటిగ్రేటెడ్ స్కూల్ నిర్మాణ పనులు 549 సర్వే నంబర్ పరిధిలో జరుగుతున్నాయని అధికారులు చెబుతుండగా, అదే ప్రాంతంలో 618 సర్వే నంబర్కు చెందిన భూములు ఉన్నాయని స్థానిక సాగుదారులు పేర్కొంటున్నారు. దీంతో సర్వే నంబర్ల సరిహద్దులు, భూముల హద్దులపై కొంతకాలంగా వివాదం కొనసాగుతోంది. ఈ నేపథ్యంలో స్థానిక సాగుదారులు హైకోర్టును ఆశ్రయించడంతో సర్వే ప్రక్రియకు ఆదేశాలు జారీ అయ్యాయి.



### ఏళ్లుగా సాగు చేస్తున్నామని కలెక్టర్‌కు వివరాలు

తమ కుటుంబాలు ఎన్నో ఏళ్లుగా ఈ భూములను సాగు చేసుకుంటూ జీవనం సాగిస్తున్నాయని స్థానిక సాగుదారులు కలెక్టర్‌కు వివరించారు. తమ భూములకు సంబంధించిన పత్రాలు, ఇతర వివరాలను ఆయనకు చూపించి, సర్వే ప్రక్రియను నిష్పక్షపాతంగా నిర్వహించి తమకు న్యాయం చేయాలని కోరారు.

### సర్వే నివేదికపై ఆసక్తి

మరోవైపు ఈ ప్రాంతంలో అభివృద్ధి పనులు కొనసాగాల్సిన అవసరం ఉందని స్థానిక ప్రజాప్రతినిధులు అధికారుల దృష్టికి తీసుకువచ్చారు. దీంతో సర్వే పూర్తయిన అనంతరం అధికారులు ఏ నివేదిక ఇస్తారు, భూముల సరిహద్దులపై ఎలాంటి స్పష్టత వస్తుంది, తదుపరి ఎలాంటి చర్యలు తీసుకుంటారన్న దానిపై స్థానికుల్లో ఆసక్తి నెలకొంది. హైకోర్టు ఆదేశాల మేరకు చేపట్టిన సర్వే అనంతరం సమస్యకు పరిష్కారం లభించే అవకాశం ఉందని అధికారులు భావిస్తున్నారు.

# సదాశివ హెవెన్స్‌లో ఘనంగా వినాయక నవరాత్రి ఉత్సవాలు.

**తొలి సమయం, పెద్ద అంబర్పేట్; సెప్టెంబర్ 25:**

పెద్దంబర్‌పేట్, పెద్దంబర్‌పేట్ పరిధిలోని సదాశివ హెవెన్స్ విల్లాస్‌లో నిర్వహించిన శ్రీ వినాయక నవరాత్రి మహోత్సవాలు భక్తిశ్రద్ధల మధ్య ఘనంగా ముగిశాయి. తొమ్మిది రోజుల పాటు ప్రత్యేక పూజలు, హారతులు, భజనలు, సాంస్కృతిక కార్యక్రమాలు, అన్నదానం, ప్రసాదాల పంపిణీ నిర్వహించారు.

ఉత్సవాల ముగింపు సందర్భంగా నిర్వహించిన లడ్డూ వేలం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. సదాశివ హెవెన్స్ అధ్యక్షులు కేతిరెడ్డి ప్రవీణ్‌రెడ్డి--శిల్పా దంపతులు రూ. 9.10 లక్షలకు లడ్డూను దక్కించుకున్నారు. ఈ సందర్భంగా కాలనీ వాసులు వారిని అభినందించారు. కాలనీ వాసుల సమిష్టి సహకారంతో ఉత్సవాలు విజయవంతమయ్యాయని నిర్వాహకులు తెలిపారు. కార్యక్రమంలో కాలనీ అధ్యక్షులు కె. ప్రవీణ్‌రెడ్డి, కార్యవర్గ సభ్యులు, డాక్టర్ కె.ఎస్.వి. సుధాకర్--సరిత దంపతులు,మహిళలు, యువత, చిన్నారులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# పెన్షన్‌కు లంచం డిమాండ్..ముగ్గురు ఉద్యోగులపై వేటు

### ఎస్సీ అభివృద్ధి శాఖ సిబ్బంది సస్పెన్షన్

**తొలిసమయం,సూర్యాపేట టౌన్,సెప్టెంబర్ ,25:**

పదవీ విరమణ పొందిన తోటి ఉద్యోగిణి పింఛను ప్రతిపాదనలు పంపడంలో నిర్లక్ష్యం వహించడంతో పాటు లంచం డిమాండ్ చేసిన ముగ్గురు ఉద్యోగులపై జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ కొరడా ఝుళిపించారు. ఈ మేరకు సీనియర్ అసిస్టెంట్, జూనియర్ అసిస్టెంట్, అటెండర్‌లను సస్పెండ్ చేస్తూ శుక్రవారం ఉత్తర్వులు జారీ చేశారు. బాధితురాలి ఫిర్యాదు మేరకు విచారణ చేపట్టిన అనంతరం ఈ చర్యలు తీసుకున్నారు. షెడ్యూల్డ్ కులాల (ఎస్సీ) అభివృద్ధి శాఖలో విధులు నిర్వర్తించిన ఓ ఉద్యోగిణి గత మార్చి నెలలో పదవీ విరమణ పొందారు. అయితే ఆమెకు రావాల్సిన పింఛను, రిటైర్మెంట్ బెనిఫిట్స్ తాలూకు ఫైలును (పెన్షన్ ప్రపోజల్) ఎప్పటికప్పుడు పై కార్యాలయానికి పంపించాల్సి ఉండగా.. గతంలో పని చేసిన అధికారిణితో పాటు సంబంధిత విభాగ ఉద్యోగులు ఉద్దేశపూర్వకంగా నిర్లక్ష్యం వహించారు. ఆ శాఖకు చెందిన గతంలో పనిచేసిన సీనియర్ అధికారిణితో .పాటు సీనియర్ అసిస్టెంట్ జి.రవివర్మ, జూనియర్ అసిస్టెంట్ బి.యాదగిరి, అటెండర్ బి.రాము బాధితుడి



నుంచి పెద్ద మొత్తంలో లంచం డిమాండ్ చేశారు. అడిగిన మొత్తం ఇస్తేనే ఫైలుపై సంతకాలు చేసి ముందుకు పంపుతామని చెప్పడంతో ఆ మొత్తం ఇచ్చేందుకు బాధితురాలు నిరాకరించడంతో నెలల తరబడి ఫైల్ కదలకపోవడంతో

కలెక్టర్‌కు ఫిర్యాదు చేశారు. సర్వీసు ముగిసి నెలలు గడుస్తున్నా లంచం ఇవ్వలేదనే సాకుతో తన పెన్షన్ ఫైలును కదలకుండా అడ్డుకుంటున్నారని లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేశారు. బాధితురాలి ఆవేదనపై తీవ్రంగా స్పందించిన కలెక్టర్.. దీనిపై సమగ్ర విచారణకు ఆదేశించారు. ఉన్నతాధికారులు జరిపిన విచారణలో ఉద్యోగులు లంచం డిమాండ్ చేసిన మాట వాస్తవమేనని, విధుల్లో తీవ్ర అలసత్వం, బాధ్యతారాహిత్యం ప్రదర్శించారని తేలింది.

విచారణ నివేదిక ఆధారంగా సీనియర్ అసిస్టెంట్ రవివర్మ, జూనియర్ అసిస్టెంట్ యాదగిరి, అటెండర్ రాములను తక్షణమే సస్పెండ్ చేస్తూ కలెక్టర్ ఉత్తర్వులు వెలువరించారు. దీంతో పాటు ఆరోపణలు ఎదుర్కొంటున్న సీనియర్ అధికారిణి పై సైతం సమగ్ర విచారణ చేయాలని కలెక్టర్ ఆదేశించారు. విధుల్లో అలసత్వం వహించినా, ప్రజలను లేదా విశ్రాంత ఉద్యోగులను కార్యాలయాల చుట్టూ తిప్పుకుంటూ లంచాల కోసం వేధించినా ఎంతటివారినైనా ఉపేక్షించేది లేదని, వారిపై శాఖాపరమైన కఠిన చర్యలు తప్పవని కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ ఈ సందర్భంగా హెచ్చరించారు.

# గ్రామీణ తెలంగాణకు శాశ్వత మౌలిక వసతుల కల్పనే ప్రభుత్వ లక్ష్యం

గ్రామీణ తెలంగాణకు మెరుగైన, నాణ్యమైన రహదారి సౌకర్యాలను అందించడమే ప్రభుత్వ లక్ష్యమని పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖల మంత్రి సీతక్క అన్నారు. హ్యామ్ (నాబీ) విధానంలో చేపడుతున్న గ్రామీణ రహదారుల అభివృద్ధి పనులను వేగంగా పూర్తి చేసి, గ్రామీణ ప్రాంతాలకు శాశ్వత మౌలిక వసతులు కల్పించాలని అధికారులను ఆదేశించారు. హనుమకొండ కలెక్టరేట్‌లో శుక్రవారం ఉమ్మడి వరంగల్, ఖమ్మం జిల్లాల ప్రాంతీయ సమీక్షా సమావేశం నిర్వహించారు. పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా శాఖల అభివృద్ధి కార్యక్రమాలపై మంత్రి సీతక్క అధికారులతో సమీక్షించారు. హ్యామ్ రహదారుల నిర్మాణానికి సంబంధించి అధికారులతో పాటు కాంట్రాక్టర్లతో ప్రత్యేకంగా సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మీడియాతో మాట్లాడారు.

హ్యామ్ రహదారుల నిర్మాణానికి సంబంధించిన అగ్రిమెంట్లు ఇప్పటికే పూర్తయ్యాయని, పనుల ప్రారంభానికి అవసరమైన సాంకేతిక ప్రక్రియ కూడా పూర్తయిందని మంత్రి తెలిపారు. నిర్మాణ పనులకు ఎదురవుతున్న సమస్యలను అధికారులతో, కాంట్రాక్టర్లతో చర్చించి పరిష్కరించినట్లు చెప్పారు. అక్టోబర్ 25న అన్ని ప్యాకేజీల్లో హ్యామ్ రహదారుల పనులు ప్రారంభించాల్సిందేనని కాంట్రాక్టర్లకు స్పష్టమైన దిశానిర్దేశం చేసినట్లు మంత్రి వెల్లడించారు. సిఈ నుంచి



ఈఈ స్థాయి వరకు అధికారుల పరిధిలోని హ్యామ్ రహదారుల పనులపై సమీక్షించి, పనులు వేగంగా ప్రారంభించేలా చర్యలు తీసుకున్నామని తెలిపారు.

PUBLICATIONS AND PRINTERING BY VEMULA AYODHYA RAMULU, H-NO 1-6-155/43/45/4 NANDI NAGAR POST: MANDAL DIST: MAHABUBABAD TELANGANA STATE INDIA PIN CODE 506101, TELTEL NO 12283, PHONE NUMBER 9000689544...